PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 67 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు శుక్రవారం 12 జూన్ 2026 వెల -3 పేజీలు -8

## ఏపీలో విస్తరిస్తున్న నైరుతి.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

ఏపీలోకి ప్రవేశించి చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు

పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక

పిడుగులతో కూడిన వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన

వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ పనులను వేగవంతం చేసిన రైతులు

ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. ఇప్పటికే రాయలసీమ, కోస్తాంధ్రలోని చాలా ప్రాంతాలను తాకిన రుతుపవనాలు, రాబోయే రెండు మూడు రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాలకు కూడా పూర్తిగా విస్తరించేందుకు వాతావరణం అనుకూలంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రుతుపవనాల కదలిక చురుగ్గా ఉండటంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి

# 21వ శతాబ్దం మోదీదే - ఎన్డీయే సమావేశంలో సీఎం చంద్రబాబు

అనిశ్చితిలోనూ పరిమితంగానే ద్రవ్యోల్బణం -ప్రధాని నాయకత్వ పటిమకు ఇదే నిదర్శనం - ఎన్డీయే పార్టీల కృతజ్ఞత తీర్మానంలో సీఎం చంద్రబాబు

అమరావతి



2

## నౌకలపై దాడులు ఆపండి: గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆగ్రహం

గల్ఫ్ జలాల్లో వాణిజ్య నౌకలపై దాడులను తీవ్రంగా ఖండించిన భారత్

అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారత నావికుల దుర్మరణం

ఘటనపై అమెరికా దౌత్యాధికారికి సమన్లు జారీ చేసి నిరసన

దాడులు ఆపి, దౌత్యమార్గాల్లో సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు

పలు నౌకల్లో చిక్కుకున్న వందలాది భారతీయుల భద్రతపై ఆందోళన

గల్ఫ్



2

## కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు.. 'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి

కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు పేరు చిక్కులు

'టీఆర్ఎస్' పేరు తమదేనంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్

మహారాష్ట్రకు చెందిన ఓ పార్టీ కూడా అదే పేరు కోసం దరఖాస్తు

కవిత పార్టీ పేరుపై ఈసీకి వందలాది ప్రజా అభ్యంతరాలు

వివరణ ఇచ్చేందుకు ఎన్నికల సంఘాన్ని కలవనున్న కవిత ప్రతినిధులు

తెలంగాణ



2

## ఏపీ లిక్కర్ స్కామ్.. రాజ్ కెసిరెడ్డి మరోసారి అరెస్ట్

తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల ఈడీ దాడులు

మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నివాసం, కార్యాలయాల్లో కూడా సోదాలు

విచారణను వేగవంతం చేసిన ఈడీ

'ఏపీ లిక్కర్ స్కామ్' కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది.

అమరావతి



ఈ అరెస్టుకు ముందు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలపై ఈడీ ఏకకాలంలో భారీ దాడులు నిర్వహించింది. రాజ్ కెసిరెడ్డితో పాటు మరో ఆరుగురు కీలక వ్యక్తుల నివాసాల్లో సోదాలు చేసింది. వీటిలో ఏపీఎస్‌బీసీఎల్ మాజీ మేనేజింగ్ 2

## మంత్రి నారా లోకేశ్ ఓఎస్డీ డాక్టర్ వరప్రసాద్‌కు రెండు స్వర్ణ పతకాలు

ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ పరిశోధనకు ఎస్‌వీ యూనివర్సిటీ పురస్కారం

డా. మన్మోహన్ సింగ్, ప్రొ. డీఎల్ నారాయణ పేర్లతో ఉన్న పతకాల ప్రదానం

గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న వరప్రసాద్



అమరావతి

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వద్ద ప్రత్యేక అధికారిగా (ఓఎస్డీ) పనిచేస్తున్న డాక్టర్ కాశిరెడ్డి వరప్రసాద్ అరుదైన విద్యావిషయక గౌరవాన్ని అందుకున్నారు. ఆర్థిక శాస్త్రంలో ఆయన 2

## రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కూటమి అభ్యర్థులు - ఈసీ ప్రకటన

రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సానా సతీశ్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, లింగమనేని రమేశ్

- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటన

అమరావతి

రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా సానా సతీశ్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ లింగమనేని రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో నలుగురూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ధ్రువీకరించింది. నాలుగు 2



## అమెరికా దాడిలో ముగ్గురు భారత నావికుల మృతి.. కేంద్ర మంత్రి వెల్లడి

ఇద్దరి మృతదేహాలు మాత్రమే లభ్యం

మరో 21 మందిని రక్షించిన సిబ్బంది

ఒమన్ తీరంలో జరిగిన ఘటన

అమెరికాకు తీవ్ర నిరసన వ్యక్తం చేసిన భారత్

అమెరికా

ఒమన్ తీరానికి సమీపంలో అమెరికా బలగాలు జరిపిన దాడిలో ముగ్గురు భారత నావికులు మరణించినట్లు కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. తొలుత వీరు గల్లంతైనట్లు సమాచారం వచ్చినా ఇప్పుడు వారి మరణాన్ని అధికారికంగా ధ్రువీకరించారు. ముగ్గురిలో ఇద్దరి మృతదేహాలు మాత్రమే ఇప్పటివరకు



2

## సర్కారీ బడులను బతికిద్దాం: తెలంగాణలో డప్పు చప్పుళ్లతో టీచర్ ఇంటింటి ప్రచారం

మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ బడుల్లో చేరికల కోసం టీచర్ ప్రచారం

డప్పు చప్పుళ్లతో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ఒప్పిస్తున్న ఉపాధ్యాయుడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ చర్యలను ప్రజలకు వివరిస్తున్న వైనం

ఊరికి గుడి ఎంత అవసరమో, బడి కూడా అంతేనంటూ గ్రామస్తులకు పిలుపు

తెలంగాణ

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, వాటిలో విద్యార్థుల నమోదును పెంచే లక్ష్యంతో తెలంగాణలో ఓ ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మహబూబాబాద్ జిల్లా పాటిమీది గూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వి. గోపీనాథ్, నూతన విద్యా సంవత్సరంలో పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరుతూ డప్పు 2



# 21వ శతాబ్దం మోదీదే - ఎన్డీయే సమావేశంలో సీఎం చంద్రబాబు

ప్రధాని నరేంద్ర మోదీదే 21 శతాబ్దమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన 25 ఏళ్లుగా నిరంతరం ప్రభుత్వాధినేతగా కొనసాగుతుండటం సామాన్య విషయం కాదన్నారు. మోదీ ఇన్నేళ్లుగా నిరంతరం ప్రజల అంచనాలను ఎలా అందుకుంటున్నారో అని తాను ఆత్మావలోకనం చేసుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నికై, అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన వ్యక్తిగా మోదీ రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో బుధవారం దిల్లీలోని భారత్ మండపంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, పార్టీల అధినేతలు ఆయణ్ని అభినందించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా వివిధ దేశాల అధినేతలు, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.

కూటమి తరఫున 11 పేజీల తీర్మానాన్ని సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టి, ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. దేశానికి సుస్థిరమైన నాయకత్వాన్ని అందిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టడాన్ని తాను అత్యంత గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు మోదీనే అని, దేశమే అన్నింటికంటే ముందు అన్న ఏకైక ఎజెండాతో పని చేస్తున్నారన్నారని, అందరూ దాన్ని అనుసరించాలి చంద్రబాబు కోరారు.

ఈరోజు ప్రపంచం తీవ్ర అనిశ్చితిలో ఉందని, యుద్ధాలు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు, ఇంధన మార్కెట్‌లలో సంక్షోభం, ప్రధాన ఆర్థిక వ్యవస్థల మందగమనం దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర సవాళ్లను విసురుతున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అయినా కూడా దేశంలో ద్రవ్యోల్బణం 3.5 శాతం వద్దే ఉందని, ప్రపంచంలోని పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఇదే అతి తక్కువ అని చెప్తూ, ఇది మోదీ నాయకత్వ పటిమకు అద్దం పడుతోందని వివరించారు.

ఇన్నేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ అలసిపోయినట్లు తానెప్పుడూ చూడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచ నాయకుడిగా ఆయనకున్న ప్రాధాన్యతను ప్రతి సర్వే సూచిస్తోందని వెల్లడించారు. నేడు ప్రపంచంలో ఎక్కడున్నా భారతీయులు మంచి గౌరవాన్ని పొందుతున్నారని, అందుకు కారణం మోదీయేనని స్పష్టం చేశారు. భారత్ నం.1 ఆర్థిక వ్యవస్థగా అవతరించడం మోదీ ద్వారానే సాధ్యమని, ఆ స్వర్ణయుగానికి ప్రయాణం మొదలైందని వ్యాఖ్యానించారు.

మోదీ నాయకత్వంపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని చంద్రబాబు వివరించారు. ప్రజలపట్ల తమ నిబద్ధత అచంచలమైందని చెప్తూ 2047 నాటికి వికసిత భారత్‌ను సాధించాలన్నదే తమ ఉక్కు సంకల్పమని పునరుద్ఘాటించారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఈ కృతజ్ఞతా తీర్మానాన్ని ఎన్డీయే పక్షాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించాయి.

ప్రధానితో సీఎం – అమిత్‌షాతో డిప్యూటీ సీఎం భోజనం: ఎన్డీయే పక్షాల సమావేశ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు, హోంమంత్రి అమిత్‌షాతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భోజనం చేశారు. దేశంలో సుదీర్ఘకాలం పని చేసిన ఎన్నికైన ప్రధానిగా మోదీ రికార్డు నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎన్డీయే మిత్ర పక్షాలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు సాగింది. రాత్రి 8 నుంచి 9 గంటల వరకు భోజన కార్యక్రమం కొనసాగింది.

# కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు.. ‘టీఆర్ఎస్’పై ముప్పేట దాడి

కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ ‘తెలంగాణ రక్షణ సేన’ (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ‘టీఆర్ఎస్’ అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ‘టీఆర్ఎస్’ అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు ‘టీఆర్ఎస్’గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. మరోవైపు, కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన ‘తెలంగాణ రాష్ట్రసామాజిక సేన’ అనే సంస్థ కూడా ‘టీఆర్ఎస్’ అనే పేరు కోసం ఈసీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు దరఖాస్తు చేసినట్లు తెలియవచ్చింది.

ఇవి మాత్రమే కాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటన ఆధారంగా సుమారు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. అదే సమయంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే ‘తెలంగాణ రాజ్య సమితి’ పేరుతో నమోదైన మరో పార్టీ కూడా ‘టీఆర్ఎస్’ అనే సంక్షిప్త నామాన్ని వాడటంపై అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, తమ వాదనలు వినిపించేందుకు కవిత ప్రతినిధుల బృందం త్వరలో ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతోంది. ఒకే పేరుపై ఇన్ని వైపుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న తరుణంలో కవిత తన కొత్త పార్టీకి ‘టీఆర్ఎస్’ పేరును దక్కించుకుంటారా లేదా అన్నది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

# ఏపీ లిక్కర్ స్కామ్.. రాజ్ కెసిరెడ్డి మరోసారి అరెస్ట్

డైరెక్టర్ డి. వాసుదేవ రెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తదితరులకు చెందిన కార్యాలయాలు, నివాస ప్రాంగణాలు ఉన్నాయి.

ఈ స్కామ్‌కు సంబంధించి ఈడీ నమోదు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) లో మొత్తం 33 మందిని నిందితులుగా చేర్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ భారీ మద్యం కుంభకోణం జరిగినట్లు ఈడీ ప్రాథమిక ఆధారాలు సేకరించింది. డిస్టిలరీలు, మద్యం సరఫరాదారుల నుంచి వేల కోట్ల రూపాయలను లంచాల రూపంలో అక్రమంగా వసూలు చేశారని ఈడీ స్పష్టం చేసింది.

దాదాపు రూ.3,200 కోట్ల రూపాయలను లంచాల రూపంలో వసూలు చేసి, వాటిని పట్టుబడకుండా ఉండేందుకు పలు నకిలీ, షెల్ కంపెనీల ద్వారా చేతులు మార్చారని ఈడీ గుర్తించింది. ఈ మద్యం సిండికేట్ వెనుక ఉన్న అసలు దొంగలు ఎవరు? ఈ వేల కోట్ల రూపాయల హవాలా డబ్బు చివరికి ఎవరి జేబుల్లోకి వెళ్ళింది? అనే కోణంలో ఈడీ విచారణను మరింత వేగవంతం చేసింది.

# మంత్రి నారా లోకేశ్ ఓఎస్డీ డాక్టర్ వరప్రసాద్‌కు రెండు స్వర్ణ పతకాలు

చేసిన పీహెచ్‌డీ పరిశోధనకు గాను తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్‌వీయూ) ఆయనకు రెండు స్వర్ణ పతకాలను ప్రదానం చేసింది.

ఎస్‌వీయూలో జరిగిన 63 నుంచి 68వ ఉమ్మడి స్నాతకోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టర్ వరప్రసాద్ ఈ పతకాలను అందుకున్నారు. ఆయనకు ‘డాక్టర్ మన్మోహన్ సింగ్ గోల్డ్ మెడల్‘ తో పాటు ‘ప్రొఫెసర్ డీఎల్ నారాయణ మెమోరియల్ పీహెచ్‌డీ గోల్డ్ మెడల్‘ లభించాయి. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపల్ బాండ్ల ద్వారా నిధుల సమీకరణపై ఆయన తన పరిశోధన సాగించారు. ఈ విధానాన్ని అటు ప్రభుత్వాలకు, ఇటు పెట్టుబడిదారులకు లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన విధానపరమైన మార్పులను తన సిద్ధాంత గ్రంథంలో కూలంకషంగా విశ్లేషించారు.

డాక్టర్ వరప్రసాద్ ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక శాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా సేవలందిస్తూనే, డిప్యూటేషన్‌పై మంత్రి నారా లోకేశ్ వద్ద ఓఎస్డీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014-19 మధ్యకాలంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో (సీఎంఓ) పనిచేసిన ఆయన, ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలు, బడ్జెట్ రూపకల్పన వంటి అంశాల్లో నిపుణుడిగా పేరుగాంచారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అప్పులకు సంబంధించిన గణాంకాలపై మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. తదుపరి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆయన తిరిగి విధుల్లో చేరడం గమనార్హం.

# రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కూటమి అభ్యర్థులు - ఈసీ ప్రకటన

ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించింది. అనంతరం ఎన్నికైన సభ్యులకు ధ్రువపత్రాలు జారీ చేసింది. రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీకాగా ముగ్గురు టీడీపీ తరఫున, ఒకరు జనసేన తరఫున ఎన్నికయ్యారు.

ఏపీ నుంచి ఖాళీ అయిన 4 రాజ్యసభ స్థానాలకు కూటమి ఒప్పందం మేరకు 4 రాజ్యసభ స్థానాల్లో 1 జనసేన, 3 టీడీపీకి ఖరారైన సంగతి తెలిసిందే. రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ గడువు సోమవారంతో ముగిసింది. మంగళవారం నామినేషన్ల పరిశీలన, బుధవారం ఉపసంహరణకు చివరి తేదీగా గడువు పెట్టారు. చివరికి నాలుగు ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలవడంతో నేడు (గురువారం) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించింది.

పార్టీకి అండగా నిలిచిన భాష్యం రామకృష్ణ: విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అన్ని విధాలా అండగా నిలిచారు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం, శిక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2024 ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ టికెట్ ఆశించినా వివిధ కారణాలతో ఆయనకు దక్కలేదు. అయినప్పటికీ పార్టీని వీడకుండా సేవలందిస్తున్నారు. తాజాగా కూటమి టీడీపీ రాజ్యసభ సీటును భాష్యం రామకృష్ణకు కేటాయించింది.

సానా సతీశ్‌కు మరో అవకాశం: కాకినాడకు చెందిన సానా సతీశ్ 2024 ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినా రాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 2024 డిసెంబరులో మోపిదేవి వెంకటరమణారావు రాజీనామాతో జరిగిన రాజ్యసభ ఉప ఎన్నికలో సతీశ్ ఎన్నికయ్యారు. ఏడాదిన్నర మాత్రమే ఎంపీగా ఉన్నందున, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని మరోసారి అవకాశం ఇచ్చారు.

ఆ ఉద్దేశంతో చింతకాయల విజయ్‌కు : బీసీ సామాజికవర్గానికి అవకాశం ఇవ్వడంతో పాటు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అధిష్ఠానం చింతకాయల విజయ్‌ను ఎంపిక చేసింది. విజయ్ తండ్రి అయ్యన్నపాత్రుడు శాసనసభాపతిగా ఉన్నా, టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విజయ్ పార్టీకి చేసిన సేవలు ఆయన ఎంపికకు కలిసొచ్చాయి. 2024 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ టికెట్ ఆశించినా అప్పటి రాజకీయ సమీకరణాల వల్ల దక్కలేదు. తన కుమారుడికి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ఈసారి గట్టిగా కోరడంతో ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని విజయ్‌కు ఛాన్స్ ఇచ్చారు.

పవన్ ఆలోచనలకు ఆకర్షితులైన లింగమనేని రమేశ్ : జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ పేరు పార్టీ అధిష్ఠనం ఎంపిక చేసింది. లింగమనేనికి పార్టీతో 2015 నుంచి అనుబంధం ఉందని పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే పవన్ ఆలోచనలకు లింగమనేని ఆకర్షితులయ్యారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా లింగమనేని, పవన్ వెంటే ఉన్నారని గుర్తు చేశారు. ఓర్పుతో ఉన్నవారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించామన్నారు. నేతల కులమతాలు పట్టించుకోకుండా అవకాశం కల్పించామని తెలిపారు. ఇదే సూత్రాన్ని రాజ్యసభ అభ్యర్థి ఎంపికలోనూ పవన్ అనుసరించారని హరిప్రసాద్ స్పష్టం చేశారు.

# సర్కారీ బడులను బతికిద్దాం: తెలంగాణలో డప్పు చప్పుళ్లతో టీచర్ ఇంటింటి ప్రచారం

చప్పుళ్లతో గ్రామమంతా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

కొంతమంది వాలంటీర్లతో కలిసి గ్రామ వీధుల్లో పర్యటిస్తూ, ఖరీదైన ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఆయన తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విద్యార్థుల విద్యాభ్యాసం, పోషకాహారం కోసం చేపడుతున్న నూతన చర్యలను ఆయన ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ ప్రచారానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, పలువురు తమ పిల్లలను ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ, గ్రామానికి గుడి ఎంత ముఖ్యమో, ప్రభుత్వ బడి కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఇటువంటి కృషి చేస్తున్నారని, బడిలో పిల్లలను చేర్పించి తమ ఊరి బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆయన చేపట్టిన ఈ చొరవ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపడుతున్న విస్తృత సంస్కరణలకు అద్దం పడుతోంది. నూతనంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు, ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్ వంటి ఆధునిక సాంకేతికతలో శిక్షణ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటు వంటి చర్యలతో అధికారులు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారు. గోపీనాథ్ వంటి ఉపాధ్యాయుల నిబద్ధత, ప్రభుత్వ ప్రయత్నాలకు తోడవ్వడం సర్కారీ బడుల పునరుజ్జీవానికి బాటలు వేస్తోంది.

# అమెరికా దాడిలో ముగ్గురు భారత నావికుల మృతి.. కేంద్ర మంత్రి వెల్లడి

లభ్యమైనట్లు తెలిపారు.

పలావు జెండాతో ప్రయాణిస్తున్న సెటెబెల్లో ఆయిల్ ట్యాంకర్‌పై ఈ దాడి జరిగినట్లు సమాచారం. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా వారిలో 24 మంది భారతీయులు ఉన్నారు. మిగిలిన వారిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందిన వారు, ఓ ఉక్రెయిన్ పౌరుడు, ఓ రష్యా పౌరుడు ఉన్నారు. దాడి తర్వాత 21 మంది భారత నావికులను సురక్షితంగా రక్షించారు. అయితే డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్ కనిపించకుండా పోయారు. తాజాగా వీరు మరణించినట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన సోనోవాల్.. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రక్షించిన సిబ్బందిని వెంటనే స్వదేశానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మృతదేహాలను కూడా త్వరగా భారత్‌కు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఇరాన్ చమురు రవాణాపై అమల్లో ఉన్న ఆంక్షలను ఉల్లంఘించిందనే ఆరోపణలతో అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ నౌకపై దాడి చేసినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణించే సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. నౌకను నిలిపివేసేందుకు కచ్చితత్వంతో కూడిన ఆయుధాలను ఉపయోగించినట్లు అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనను భారత్ తీవ్రంగా ఖండించింది. భారతీయులు ప్రయాణిస్తున్న నౌకపై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమని తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులు మరింత పెరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

## ఎస్ఐ నుండి సిఐలుగా పదోన్నతి పొందిన పోలీసు అధికారులను అభినందించిన ...

## కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**పోలీసు శాఖ గౌరవాన్ని మరింత పెంచాలి**

**ఎస్ఐ స్థాయి నుండి సిఐలుగా పదోన్నతి**



కర్నూలు,(కింగ్ )
కర్నూలు రేంజ్ పరిధిలో ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) నుండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా పదోన్నతి పొందిన పోలీసు అధికారులు మంగళ వారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీసు అధికారులను డీఐజీ గారు అభినందించారు. పదోన్నతితో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు.

ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, చట్టబద్ధంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో మరింత చొరవ చూపాలని తెలిపారు.

పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. సీఐలుగా పదోన్నతి పొంది డీఐజీ ని కలిసిన వారిలో... ఎ.పి. శ్రీనివాసులు, జీవన్ రెడ్డి , ముత్యాల శ్రీనివాసులు, ధనుంజయ,తిమ్మయ్య, లక్ష్మీనారాయణ, హనుమంతయ్య, లలిత ఉన్నారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు కర్నూలు రేంజ్ డీఐజీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## ఆత్మ హత్య చేసుకొని మరణించిన వీఆర్వో షేక్ మహమ్మద్ హుస్సేన్ తనయుడు మౌలాలికి కారుణ్య నియామకం కింద రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం,

**నియామక పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు,(కింగ్ )
కర్నూలు జిల్లాలో ఇటీవలే ఆత్మ హత్య చేసుకొని మరణించిన వీఆర్వో షేక్ మహమ్మద్ హుస్సేన్ తనయుడు మౌలాలికి కారుణ్య నియామకం కింద రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, జోహారాపురంలో స్థలం కేటాయిస్తూ సంబంధిత పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




## స్వర్ణ వార్డు కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, / గూడూరు, (కింగ్ )
గూడూరు మండల కేంద్రంలోని 6వ వార్డు స్వర్ణ వార్డు కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**సినిమా**

## దర్శకుడి ఆరోపణలపై స్పందించిన నటి వరలక్ష్మీ శరత్‌కుమార్

రేపు విడుదల అవుతున్న వరలక్ష్మి 'పోలీస్ కంప్లైంట్' చిత్రం
ప్రమోషన్స్ కు వరలక్ష్మి సహకరించలేదన్న దర్శకుడు
అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులో ఉన్ననన్న వరలక్ష్మి




తనపై దర్శకుడు సంజీవ్ మేగోటి చేసిన ఆరోపణలను నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ తిప్పికొట్టారు. ఆయన దర్శకత్వంలో ఆమె నటించిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం జూన్ 12న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కు వరలక్ష్మి సహకరించలేదని, డబ్బులు తీసుకొని కూడా ఇంటర్వ్యూలు ఇవ్వకపోవడం వల్ల భారీ నష్టం వాటిల్లిందని దర్శకుడు ఇటీవల ఆరోపించారు. ఈ వివాదంపై వరలక్ష్మి స్పందిస్తూ... చిత్ర బృందానికి అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులోనే ఉన్నానని, సినిమాకు సంబంధించిన వేడుకల్లో పాల్గొన్నానని స్పష్టం చేశారు. వేదికపై దర్శకుడు ఏం మాట్లాడారో తనకు పూర్తిగా తెలియదన్నారు.

కొన్ని విషయాల్లో తనకంటూ సొంత అభిప్రాయాలు ఉంటాయని, అందుకే చిత్రబృందం చేస్తున్న ఆరోపణల గురించి బహిరంగంగా చర్చించి వివాదాన్ని పెద్దది చేయడం ఇష్టం లేదని తెలిపారు. తాను అందరిలా ఆరోపణలు చేయలేనని పేర్కొన్నారు. తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళతానని ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన నోట్ ద్వారా స్పష్టం చేస్తూ ఈ వివాదానికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు.

## చిరంజీవి 'మెగా158' పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తి

పొల్లాచ్చిలో కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు తెలిపిన దర్శకుడు బాబీ
ఈ చిత్రంలో మలయాళ నటి అనశ్వర రాజన్ కీలకపాత్ర
వాల్తేరు వీరయ్య తర్వాత చిరు-బాబీ కాంబోలో రెండో సినిమా
థమన్ సంగీతం, జైలర్ సినిమాటోగ్రాఫర్ విజయ్ కార్తీక్ కన్నన్ వర్క్



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'మెగా158' ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా తమిళనాడులోని పొల్లాచ్చిలో చేపట్టిన కీలక షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది. ఈ విషయాన్ని దర్శకుడు బాబీ కొల్లి గురువారం తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ షెడ్యూల్‌లో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు.

# రెండేండ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం సభను విజయవంతం చేద్దాం

కూటమి కార్యకర్తల్లారా కలసిరండి కదలిరండి సభను విజయవంతం చేయండి

చీకటి పాలన అంతమై రెండేళ్ళు

రెండేండ్ల కూటమి పాలనలో రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి...

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అన్న ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతోనే సంక్షేమానికి నాంది..

సంక్షేమ సభను విజయవంతం చేసి కూటమి ఐక్యతను చాటుదాం

## టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి



( పెమ్మా మల్లికార్జున) న్యూస్ బ్యూరో చీఫ్ ,(కింగ్ )

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో రాష్ట్రం సమగ్రాభి వృద్ధి సాధించిందని , అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచి ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతిని పొందిన ఏకైకజనాకర్షక నాయకుడుగా గుర్తింపు పొందారు అని తెలుగు ప్రజలందరూ అన్నగా పిలుచుకునే మహానీయుడు ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పాలనకు పునాది పడిందని ప్రముఖ వ్యాపార దిగ్గజం డాలర్స్ గ్రూప్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. నేడు ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం దామినేడు వద్ద జరుగు 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం సభను విజయవంతం చేయాలని టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్వాగత తోరణాలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్ గారికి తిరుపతి జిల్లా ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ తరపున అఖండ ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానం పలకడానికి టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తు డా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వ విజయోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ వీ ఎన్. మాధవ్ గారి ఆధ్వర్యంలో జరుగు సంక్షేమ సభను విజయవంతం చేయాలని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. తిరుపతిలో జరుగు ఈ పవిత్రమైన కార్యక్రమానికి తిరుపతికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ వీ ఎన్. మాధవ్ గారికి కూటమి నాయకులు, అభిమానులు కార్యకర్తలు మహిళలు యువత ఐక్యతతో కలిసి వచ్చి అఖండ ఘన స్వాగతం పలుకుతూ కూటమి ఐక్యతను చాటాలని తిరుపతి తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. రెండేండ్ల కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి సంక్షేమం దేశానికే గర్వకారణం అని అది ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే సాధ్యమని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంక్షేమ సభకు రాయలసీమ జిల్లాల నుంచి మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు తరలి వస్తున్నారని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. కూటమి కార్యకర్తల్లారా కలసిరండి కదలిరండి కూటమి ఐక్యత ప్రపంచ చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ సభను విజయవంతం చేయాలని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. కూటమి ప్రభుత్వ అధికారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో సంక్షేమ ఫలాలు అందుకొన్న ప్రతి లబ్ది దారుడు పాల్గొని సభను విజయవంతం చేయాలని టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి అధికారులు సభ్యులు, తిరుపతి తు డా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేరు పేరునా ప్రతిఒక్కరికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

చీకటి పాలన అంతమై రెండేళ్ళు

టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, తుడా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

భారత రాజ్యాంగం ప్రసాదించిన అపురూపమైన స్వేచ్ఛా స్వాంతంత్ర్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి దూరం చేసి, పరదాల చాటున నల్ల జీవోల పాలన అందిస్తూ, ప్రశ్నించిన ప్రజాస్వామ్య వాదులపై అక్రమ కేసులతో విరుచుకుపడిన మరియు ఆర్థిక విధ్వంసానికి పర్యాయపదంగా నిలిచిన వైసిపి అధినేత జగన్ రెడ్డి యొక్క చీకటి పాలన అంతమై, రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమై రెండేళ్ళు పూర్తి అయ్యిందని తెలుగుదేశం పార్టీ తిరుపతడప్రారంభమై రెండేళ్ళు పూర్తి అయ్యిందని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తు డా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధిని అటకెక్కించి రాష్ట్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన జగన్ రెడ్డి... ఎన్డీయే కూటమి నడుపుతున్న ప్రజా ప్రభుత్వం పైన చౌకబారు విమర్శలు చేయడమే కాక, వారి చీకటి పాలనకు గుర్తుగా నిలిచిన నల్ల రంగు రాజకీయాలు చేస్తూ దానవులకు ప్రతిరూపంగా నిలుస్తున్నారని ఆరోపించారు. పరీక్షలు అంటే తెలీని వ్యక్తులు, రిజర్వేషన్లంటే తెలీని వాళ్లు డీఎస్సీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్న గొడ్డలి పార్టీ... నేరాలు చేసి ఎదుటి వాళ్లపై నెట్టడంలో వైసిపి వారిది ప్రత్యేక శైలి.ప్రజలు తనకిచ్చిన పాలనాధికార అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ అటు ప్రజలను,ఇటు ప్రభుత్వ సంపదను దోచుకోవడానికి కొత్తకొత్త ఎత్తుగడలు వేసి రోజుకో దోపిడీ, నెలకో కుంభకోణం చేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న వైసిపి....అసలైన ద్రోహి, వెన్నుపోటు దారు అని ఆరోపించారు.

ప్రజాస్వామ్యాన్ని గెలిపించడానికి 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో ప్రజలంతా ఏకమై ఉప్పెనలా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి, భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా 94% స్ట్రైక్ రేట్ తో 175 కు గాను 164 స్థానాలలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించుకొని, ప్రజాస్వామ్యయుత ప్రజా ప్రభుత్వాన్ని సాధించుకొని రెండేళ్ళుగా అరాచక వైసిపి లేని స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం జీవిస్తోందని టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి , తు డా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గుర్తు చేశారు.

భారతదేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రానికి రానంతగా ఇరవై లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం చూసి ఓర్చుకోలేక వైసిపి సైకో బృందాలు పరిశ్రమల స్థాపనకు అడుగడుగునా అడ్డుతగులుతూ,యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి,యువ శక్తిని నిర్వీర్యం చేయాలని చూస్తున్న జగన్ రెడ్డికి రాష్ట్ర యువత గత ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పినా కూడా ఇంకా బుద్ధిలో మార్పు రాలేదని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆరోపించారు. తిరుపతిలో జరుగు సంక్షేమ సభతో వై సీ పీ. కి కనువిప్పు కలగాలని కూటమి అధికారంలో జరిగిన అభివృద్ధి కూటమి ఐక్యతను చూసి జగన్ కు దిమ్మతిరిగి బొమ్మ కనపడాలని టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డు సభ్యులు, తిరుపతి తు డా చైర్మెన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు

# వైసీపీ పాలనలో గనులు శాఖ నిర్వీర్యం.

# బెల్ట్ షాపులపై ఉక్కు పాదం..

## రాష్ట్ర గనులు భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొందు రవీంద్ర..

ఎక్సైజ్, మైనింగ్ రంగాల్లో పారదర్శకత, సంస్కరణలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

మంత్రి కొల్లు రవీంద్ర..

హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జెసి శివ్ నారాయణ్ శర్మ.

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు.

మదనపల్లి ,(కింగ్ )









వైసీపీ ప్రభుత్వంలో గనుల శాఖను నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలో బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపుతున్నట్లు రాష్ట్ర గనులు,భూగర్భ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.ఎక్సైజ్, మైనింగ్ రంగాల్లో పారదర్శకత, సంస్కరణలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.గురువారం అన్నమయ్య జిల్లాకు వచ్చిన సందర్భంగా మదనపల్లి కలెక్టరేట్‌లో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించిన ఎక్సైజ్ అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు.ఎక్సైజ్ శాఖలో గతంలో నెలకొన్న పరిస్థితులను సరిదిద్దుతూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం ద్వారా ప్రస్తుతం 60 నుంచి 70 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని, వాటిని 100 శాతానికి పెంచే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

సరిహద్దు జిల్లాల్లో నాన్-డ్యూటీ పెయిడ్ మద్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు తీసుకున్న చర్యల వల్ల ఆదాయంలో 30 నుంచి 40 శాతం వరకు వృద్ధి నమోదైందన్నారు. అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు, గంజాయి రవాణా వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.మద్యం నాణ్యత, ధరలు, ఎంఆర్పీ ఉల్లంఘనలు, విక్రయ సమయాల అమలు తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

విధి నిర్వహణలో అనారోగ్యంతో మరణించిన ఎక్సైజ్ శాఖ ఉద్యోగి కుటుంబానికి శాఖ ఉద్యోగుల సంఘం ద్వారా రూ.5 లక్షలు, ప్రభుత్వ తరపున మరో రూ.5 లక్షలు కలిపి మొత్తం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. అలాగే ఆయన భార్యకు కారుణ్య నియామకం కింద త్వరలోనే ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.మైనింగ్ రంగంపై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మదనపల్లి వైట్, ఇస్కాన్ వైట్, కలర్ గ్రానైట్ వంటి ఖనిజాలకు డిమాండ్ ఉందన్నారు. ఖనిజ తవ్వకాలలో భద్రతా ప్రమాణాలు, నిబంధనల అమలును పరిశీలించేందుకు క్వారీలను సందర్శిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తిస్తే విజిలెన్స్ తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మైనింగ్ రంగంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించడం వల్ల కార్యకలాపాలు పునరుద్ధరించబడి, ప్రభుత్వ ఆదాయంలో సుమారు 40 శాతం వృద్ధి నమోదైందన్నారు. భవిష్యత్తులో బీచ్ సాండ్ మినరల్స్, ఐరన్ ఓర్, లైమ్ స్టోన్ వంటి ఖనిజ వనరుల అన్వేషణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పర్యావరణ, అటవీ శాఖల అనుమతులు వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.ఖనిజ సంపదను సమర్థవంతంగా వినియోగించి వాల్యూ అడిషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు షాజహాన్ భాష, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## రోడ్ల విస్తరణ పనులు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )

చిత్తూరు నగర పరిధిలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ, ఎన్.హెచ్, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి నగరంలోని పలమనేరు రోడ్డు, కట్టమంచి రోడ్డు, సాంబయ్య కండిగ రోడ్డులను పరిశీలించారు. మొదటగా దర్గా సర్కిల్ నుంచి ఇరువారం బైపాస్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. పలు ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక అధికారులను ఆదేశించారు. దర్గా సర్కిల్ నుండి న్యూట్రిన్ ఫ్యాక్టరీ వరకు 80 అడుగుల మేర, న్యూట్రిన్ ఫ్యాక్టరీ నుండి ఇరువారం బైపాస్ వరకు 100 అడుగుల మేర రోడ్డు నిర్మాణానికి అనువుగా విస్తరణ పనులు చేపట్టాలన్నారు. మిగిలి ఉన్న భవన యజమానులతో చర్చించి, వారిని ఒప్పించి అవసరమైన స్థలాన్ని సేకరించాలన్నారు. ఎమ్మెస్సార్ సర్కిల్ నుండి మురుకంబట్టు వరకు ఉన్న కట్టమంచి రోడ్డును 80 అడుగుల మేర విస్తరించడానికి నిధులు మంజూరైన నేపథ్యంలో పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం కట్టమంచి – సాంబయ్య కండిగ రోడ్డు పనులను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ఆలయానికి ప్రత్యామ్నాయంగా స్థలం చూపించి రోడ్డు విస్తరణకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో







కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తులు..

బి.కొత్తకోట ,(కింగ్ )




బి. కొత్తకోటలోని ఆదర్శ పాఠశాలలో 2026 -2027 విద్యా సంవత్సరానికి గాను మిగిలి ఉన్న 6.తరగతి నుండి 9. తరగతి వరకు మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఈనెల 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి.ఎస్. లిషా నందిని కోరారు.6. తరగతి నుండి 9.తరగతి వరకు ప్రవేశాల కోసం ఈనెల 24వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులు జాబితాను 25వ తేదీ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. 26వ తేదీ సర్టిఫికెట్లు పరిశీలన నిర్వహించబడుతుందని విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది మిగిలిన ఖాళీలను స్థానిక స్థానికేతర అభ్యర్థులతో నిబంధన మేరకే భర్తీ చేయబడుతుందని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్యోగం చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ బి.ఎస్. లిషా నందుని కోరారు.

# అకాల వర్షాలపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ కార్యాలయంలో 91549 70454 నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా ,(కింగ్ )

ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆదేశించారు. వాతావరణ, విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. విజయవాడ నగరపాలక సంస్థ, మున్సిపల్, పంచాయతీ శాఖలు డ్రైనేజీ వ్యవస్థల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడా నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని, పంటలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మిర్చి రైతులను అప్రమత్తం చేయాలని కళ్లాల్లోని మిర్చిని జాగ్రత్తగా భద్రపరచుకునేలా చేయూత ఇవ్వాలని ఆదేశించారు.

రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఆర్ అండ్ బీ తదితర శాఖలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రజలు వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకూడదని, చిన్నపిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా స్థానిక అధికారులను వెంటనే సంప్రదించాలని కోరారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో కూడా కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454 )అందుబాటులో ఉందని.. ఈ నెంబర్ కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పంటలకు జరిగిన నష్టంపై రైతులకు పరిహారం అందుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# ఎరువుల అమ్మకాలు ఏపీ ఎఐఎంఎస్ యాప్ ద్వారానే నిర్వహించాలి..

### ఎరువుల అమ్మకాల్లో పారదర్శకతకు ఏపీ ఎఐఎంఎస్ కీలకం..

### రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, పారదర్శకంగా సరఫరా చేయాలి...

### జి.కొండూరు మండలంలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.



విజయవాడ,(కింగ్ )

రైతులకు అవసరమైన ఎరువులను ఏపి ఎఐఎంఎస్ యాప్ ద్వారానే నిర్వహించాలని రైతుల అవసరాలకు అనుగుణంగా సకాలంలో ఎరువులను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఎరువుల అమ్మకదారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోని మనగ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయాల నమోదు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు, రైతులకు జారీ చేస్తున్న బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను పారదర్శకంగా, సమర్థవంతంగా సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏపీఏఐఎంఎస్ యాప్‌ను తీసుకువచ్చిందన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి యాప్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గత ఏడాది ఖరీఫ్ పంట నమోదును ఏపీఏఐఎంఎస్ యాప్‌తో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ఎరువుల అమ్మకదారులు యాప్‌లో లాగిన్ అయి రైతు ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలని, అనంతరం రైతు మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేసిన తర్వాత రైతుకు సంబంధించిన భూమి, పంట వివరాలు యాప్‌లో నమోదై ఉంటాయన్నారు. రైతు సాగు చేస్తున్న పంట అవసరాలకు అనుగుణంగా మొదటి, రెండో, మూడో విడతలుగా ఎరువులను సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి డోస్‌కు తదుపరి డోస్ మధ్య కనీసం 20 రోజుల వ్యవధి ఉండేలా ఎరువుల పంపిణీ నిర్వహించాలన్నారు. ఎరువుల విక్రయాలు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారానే నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను పాటించకుండా వ్యవహరించినట్లయితే సంబంధిత అమ్మకదారుల పై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందేలా ప్రతి ఎరువుల అమ్మకదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా డీలర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు జారీ చేయాలని, ఎరువుల ధరల పట్టికను దుకాణంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఎరువుల నిల్వల వివరాలు, విక్రయాల సమాచారం, అందుబాటులో ఉన్న రకాల గురించి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా తగిన నిల్వలను నిర్వహిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాలపై నిరంతర తనిఖీలు నిర్వహించి నిబంధనల అమలును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎరువుల పంపిణీకి సంబంధించి ప్రతి లెక్కా చాలా పక్కాగా ఉండాలని.. ఎక్కడ ఎలాంటి ఫిర్యాధులు రానీయరాదన్నారు. ఎరువుల వివరాలు వాటి ధరలు, ఇప్పటి వరకు జరిగిన అమ్మకాల వివరాలను నోటీస్ బోర్డు నందు తప్పని సరిగా పొందుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువులను అధిక ధరలకు అమ్మడం, ఇతర ప్రయోజనాలకు మళ్ళించడం వంటి వాటివి తారసపడితే వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆకస్మీక తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జి. కొండూరు తహాశీల్ధార్ కె. ఆర్ రాణి, మండల వ్యవసాయ అధికారి కె. సిహెచ్ సూరిబాబు, మన గ్రోమోర్ సెంటర్ స్టోర్ మేనేజర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమైనది

## జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి

అమలాపురం,(కింగ్ )

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమైన దని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి అ న్నా రు గురువారం జిల్లాస్థాయి లో ఈ ఆర్ వో లు ఏ ఈ ఆర్ వో లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రతి మండలం నుండి ఇద్దరు బిఎల్వోలు శిక్షణ కార్యక్రమం జాయిం ట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా విధు లు నిర్వ హించడమే బి ఎల్ ఓ యాప్ శిక్షణ యొక్క పరమావధని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొ న్నారు ఈ సవరణ ప్రక్రియను డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నూటికి నూరు శాతం ఖచ్చి తత్వం తో పూర్తి చేయడా నికి బి. ఎల్. ఓ. యాప్ విని యోగంపై ప్రత్యేక శిక్షణ కార్య క్రమాలను నిర్వహిం చామన్నారు బి ఎల్ వో యాప్ డిజిటలైజేషన్ ద్వారా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రి యను పూర్తిగా కాగిత రహితంగా డిజిటల్ పద్ధతిలో మార్చడం జరుగుతుందన్నారు.

ఎఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చేయడం ఒకే ఓటరుకు రెండు చోట్ల ఓటు లేకుండా నివారించడం.

ఎపారదర్శకత పెద్ద పేట వేసి క్షేత్రస్థాయి పరిశీలన డేటా ను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో ఉన్నతాధికారులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు

ఎయాప్ ద్వారా బిఎల్వోలు నిర్వహించాల్సిన ప్రధాన విధులు ఇంటింటి పరిశీలన

ఎశిక్షణలో భాగంగా బి ఎల్ ఓ యాప్‌తో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను ఎలా ధృవీకరించాలో నేర్పించడం జరిగింద న్నారు.ఎమరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు ఓటర్లను గుర్తించి, యాప్‌లో తగిన కారణాల తో మార్క్ చేయడం.18 సంవత్సరాలు నిండిన లేదా అర్హత తేదీ జూలై 1 2026 నాటికి నిండబోయే నూతన ఓటర్లను గుర్తించి ఫారమ్‌లు పూర్తి చేయిం చడం చేయాలన్నారు.



ఎవివిధ ఫారమ్‌ల పరిశీలన

ఎలేదా ఆఫ్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను బి ఎల్ ఓ యాప్ చెక్‌లిస్ట్ ద్వారా క్షేత్రస్థాయి లో పరిశీలించి నివేదికను సమర్పించడం జరుగుతుం దన్నారు ఎపోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ఎజిపిఎస్ కో-ఆర్డినేట్స్ పోలింగ్

# జిల్లాలో బాల్య వివాహాల నిరోధంతోనే బాలికల ఉజ్వల భవిష్యత్తు సాధ్యం:

## జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్.




అమలాపురం ,(కింగ్ )

బాల్య వివాహాలనే సామా జిక జాడ్యాన్ని సమాజం నుండి పూర్తిగా సమూలం గా నిర్మూలించినప్పుడే బాలికల ఉజ్వల భవి ష్యత్తు, మహిళా సాధికా రత సాధ్యమవుతుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందితో బాల్య వివాహా ల నిషేధం - నేడు నిరోధి ద్దాం - రేపటిని బలోపేతం చేద్దాం అనే అంశంపై జిల్లా స్థాయి అవగాహన సమా వేశం కలెక్టరేట్ వేదికగా ఆయన అధ్యక్షతన నిర్వ హించారు.ఎఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ కొన్ని మండలాలలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదవడానికి గల కారణాలను సిబ్బంది ద్వారా విశ్లేషించారు. తరచుగా పిల్లల తల్లి దండ్రులతో సంప్ర దింపులు జరిపి కౌమార బాలికల ఉజ్వల భవిష్యత్తుకు అన్ని రకాలుగా చర్యలు తీసు కోవాలన్నారు మైనర్ బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమే కాకుండా, వారి శారీరక, మానసిక ఎదుగు దలను తీవ్ర ఆటంకాలు ఎదురవు తాయన్నారు క్షేత్రస్థాయిలో పనిచేసే ఐసిడిఎస్ సూప ర్వైజర్లు, అంగన్‌వాడీ కా ర్యకర్తలు బాల్య వివాహాల నిరోధం లో కీలక పాత్ర పోషించాలని పిలుపుని చ్చారు. గ్రామా ల్లో ఎక్క డైనా బాల్య వివాహాలు జరుగుతున్న ట్లు సమా చారం తెలిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాల న్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృతంగా అవ గాహన కల్పించాలని స్పష్టం చేశా రు బాల్య వివాహాల నిరో ధక చట్టం-2006 ప్రకారం వివాహం చేసే తల్లిదండ్రు లు, జరిపించే పురోహితు లు, హాజరయ్యే వారిపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.నేడు మనం తీసుకునే ముందస్తు నిరోధక చర్యలే , రేపటి తరం బాలికల సగర్వ సాధికారతకు పునాది వేస్తాయన్నారు. బాలికలు చదువుకుని ఉన్నత శిఖరా లను అధిరోహించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. బాల్యవివాహాలు టీనేజ్ గర్భధారణలపై ఉమ్మడి పోరాటం చేయా లని ఆదేశించారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికలు శారీరకంగా మానసికంగా తీవ్రమైన ఒత్తిడికి గురి అవుతారని దీనివల్ల గర్భ దారణలు పెరిగి తల్లి పిల్లల ప్రాణాలకే ప్రమాదంగా మారుతుందన్నారు ఇది సమాజంలో రక్తహీనత శిశు మరణాలు రేటు పెరగడానికి ముఖ్య కారణం అవుతుందన్నారు సచివాలయాలు పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్లు అంగ న్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లతో కూడిన బృందా లు నిరంతరం నిఘా ఉం చాలన్నారు.తల్లిదండ్రులలో మార్పు రావాల్సిన అవసరం ఉందని ఆడపి ల్లలకు పెళ్లి భారం అనే భావన పోగొట్టేలా గ్రామీణ ప్రాంతాలలో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు ముఖ్యంగా పాఠశాల కళాశాలల లో విద్యా ర్థినులకు బాల్య వివాహాల దుష్ప రిణామాలు చట్టాల పై అవ గాహన పెంచాల న్నారు. డ్రాప్ అవుట్ లు గుర్తించి వారి మళ్ళీ చదువుకునేలా విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చదువు ఒక్కటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలద న్నారు. ఈ సామాజిక రుగ్మతను రూపుమాప డానికి స్వచ్ఛంద సంస్థలు ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు సమా జానికి శాపంగా మారిన బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టడమే మన అందరి ప్రథమ కర్తవ్యం కావాలని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కె నాగమణి జిల్లా వైద్య ఆరోగ్య అధి కారి డాక్టర్ ఎం దుర్గారావు దొర డి సి హెచ్ ఎస్ కార్తిక్, సిడిపివోలు సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతా, శిశు మరణాల నివారణకు పూర్తి సమన్వయం, వైద్య వ్యవస్థ బలోపేతం ద్వారా సమర్థవంతంగా పనిచేయాలి:

## జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వైద్య సిబ్బందికి సూచన:



అమలాపురం ,(కింగ్ )

ఎకమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య వసతులు కల్పన కొరకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాల ని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీ. కొత్తపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు, రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమ ప్రతినిధులు, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లతో మాతా శిశు సంరక్షణ, వైద్య సేవల బలోపేతంపై ఆయన ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాతా శిశు మరణాలు సంభవించడానికి గల కారణాలపై సమగ్రంగా విచారించారు. ఈ విచారణలో గర్భిణీల నమోదు ఫాల్ అప్ వైద్య సేవలు అందించడం గర్భిణీలకు బేస్ లైన్ వైద్య పరీక్షలు నిర్వహణ ద్వారా వ్యాధులు రక్తహీనత తదితర లోపాలు గుర్తింపు వంటి 64 వైద్య పరీక్షలను నిర్వహించాలన్నారు. గర్భిణీ నమోదు అంశంలో ఆశా యాప్ నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. వైద్యాధికారులు సూచనలు పరిగణనలో తీసుకొని ప్రతి పీ.హెచ్.సి , సి.హెచ్.సి లలో గర్భిణీ స్త్రీలకు నవజాత శిశువులకు అవసరమైన కనీస వైద్య పరికరాల సేవల కొరకు ప్రతిపాదనలు క్రోడీకరించి ఈ నెల 23 నాటికి సమర్పించాలన్నారు.ఎనవజాత శిశు వుల సంరక్షణ కేంద్రాల ఏర్పాటు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లా పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య వసతులు కల్పిస్తూ, మాతా శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించడమే లక్ష్యంగా వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎమెరుగైన వసతుల కల్పన ద్వారా సామాజిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, ల్యాబ్ పరీక్షల సదుపాయాలు మరియు అత్యవసర వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పు ప్రమాదకరమని భావించిన హైరిస్క్ గర్భిణీల పట్ల మరింత కేర్ తీసుకొని కాన్పు నిర్వహణ కొరకు మెరుగైన ఆసుపత్రులకు తరలించాలని ఆయన స్పష్టం చేశారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ సిస్టం ద్వారా పిండ ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేలా కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించాలన్నారు. ఎనవజాత శిశువుల కేర్ యూనిట్ల ఏర్పాటుకు పుట్టిన పిల్లల్లో ఆరోగ్య సమస్యలను త్వరితగతిన గుర్తించి చికిత్స అందించేందుకు వీలుగా ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ యూనిట్లను బలోపేతం చేయాలని అవసరమైన చోట కొత్త యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎహై-రిస్క్ గర్భాల గుర్తింపు ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గర్భిణీలను సకాలంలో నమోదు చేసి, వారిలో హై-రిస్క్ (అధిక ప్రమాదం ఉన్న) గర్భిణీలను ముందే గుర్తించి ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. వారికి వంద శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు.ఎసమన్వయలోపం ఉండకూడదన్నారు. వైద్యాధికారులు ఆశా వర్కర్ల నుంచి నిరంతరం నివేదికలు తీసుకుంటూ, లంక గ్రామాలు మరియు సుదూర ప్రాంతాల్లో ఉన్న గర్భిణీలకు అంబులెన్స్ సేవలు సకాలంలో అందేలా పర్యవేక్షించాలన్నారు.ఎవిధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రతీ ఒక్క ప్రాణం ఎంతో విలువైనదని కలెక్టర్ హెచ్చరించారు. అందరి ఉమ్మడి ప్రయత్నాలతో జిల్లాలో మాతా శిశు మరణాల రేటును సున్నాకు తీసుకురావడమే మన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఎఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గా రావు దొర, జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ కార్తీక్, వివిధ సి. హెచ్.సి,పీహెచ్ సి ల వైద్యులు,సూపర్ వైజర్లు, వైద్యాధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా రోడ్డు పనులు.. ప్రజలకు ట్యాంకర్ తో త్రాగునీరు అందించిన.. గళ్ళ రాము





గోకవరం,(కింగ్ )
తంటికొండ నుంచి రాఘవపురం వరకు 5 కోట్ల నలభై లక్షలు నిధులతో వేస్తున్న రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని టీడీపీ నాయకులు భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము తెలిపారు.ఈసందర్భంగా రాము మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తంటికొండ నుంచి రాఘవాపురం వరకు రోడ్డు అధ్వానంగా ఉందని ఈ రోడ్లో ఉన్న గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 5కోట్ల నలభై లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు.అనిదులతో రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామంలో మొదటి నుండి చివరివరకు సీసీ రోడ్లు వెయ్యడం జరుగుతుదన్నారు. ఊరు బయట నుంచి తారు రోడ్డు వెయ్యడానికి పనులు సరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.రోడ్డు పనులు చెయ్యడం వల్ల గాదేలపాలెం గ్రామంలో పైప్ లైన్లకు ఆటంకాలు రావడంతో ప్రజలు త్రాగు నీరుకు ఇబ్బందులు పడుతున్నా కారణంగా వాటర్ ట్యాంకర్ తో తాగునీరు అందించడం జరుగుతుందని రాము తెలిపారు.మా గ్రామాల్లో ప్రజలు అందరి తరుపున ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని గళ్ళ రాము తెలిపారు.

## బాలుడి ఆపరేషన్‌కు ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తా...
### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం ,(కింగ్ )
గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన 7 ఏళ్ల బాలుడు నీలం ధకినేష్ హేమంత్ సాయి వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్.ఓ.సి. మంజూరు చేయించి ఆపరేషన్‌కు సహకరిస్తానని హామీ ఇచ్చారు.
నీలం రాజేశ్వరి కుమారుడు ధకినేష్ హేమంత్ సాయి బైలేటరల్ అన్‌డిసెండెడ్ టెస్టిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. రాజమహేంద్రవరం డెల్టా హాస్పిటల్‌లో ఆపరేషన్‌కు రూ.3,59,500/- ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించలేక ఎమ్మెల్యేను ఆశ్రయించారు.
వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాసి ఎల్.ఓ.సి. మంజూరు చేయాలని కోరారు. ఆసుపత్రి ఎస్టిమేషన్, ఎల్.ఓ.సి. దరఖాస్తు పత్రాలను లేఖకు జత చేశారు. తొందరలోనే ఆపరేషన్ నిర్వహించి బాలుడి రోగ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
దీనిపై బాలుడి తల్లిదండ్రులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ పురంశెట్టి శివాజీ, తిరుమలాయపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షులు కోదూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా తయారీ, విక్రయ కేంద్రాల్లో కఠిన భద్రతా నిబంధనలు అమలు చేయాలి
### -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.

కాకినాడ ,(కింగ్ )

కాకినాడ జిల్లా పరిధిలో బాణసంచా భద్రత, నియంత్రణ, ముందస్తు నివారణ చర్యలు, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(ఎన్డీఎంఏ) ఆదేశాల అమలుపై గురువారం కాకినాడ కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,పెట్రోలియం పేలుడు పదార్థాల భద్రతా సంస్థ, రెవెన్యూ, పోలీస్, కార్మిక, కర్మాగారాల శాఖ, అగ్నిమాపక, మరియు పంచాయతీ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవలి కాలంలో సామర్లకోట మండలం వెట్లపాలెం గ్రామంలోని బాణసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాద దుర్ఘటనను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో ఏలాంటి ప్రాణనష్టం కలిగించే సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన తక్షణ, దీర్ఘకాలిక చర్యలపై ఈ సందర్భంగా విస్తృతంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని బాణసంచా తయారీ, విక్రయ, రిటైల్ కేంద్రాలు, గంధకపు నిల్వ కేంద్రాలలో తీవ్రమైన లోపాలు, నిబంధనల ఉల్లంఘనలు తనిఖీ చేసి ఏడు రోజుల్లోగా అన్ని శాఖలు తక్షణమే సమగ్ర నివేదికలను సమర్పించాలని, భద్రతా ప్రమాణాలు పాటించని, నిబంధనలను ఉల్లంఘించే యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం, "జిల్లా బాణసంచా భద్రతా కమిటీ" ని పునరుద్ధరించి, ఇందులో పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ, అగ్నిమాపక, పోలీస్, కార్మిక, కాలుష్య నియంత్రణ మండలి అధికారుల భాగస్వామ్యాన్ని తప్పనిసరి చేయాలన్నారు.

## వి వి సి మోటార్ వారి మహీంద్రా ట్రాక్టర్ షోరూంని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీడీపీ చింతూరు మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్. జమాల్ ఖాన్



చింతూరు ,(కింగ్ )
చింతూరు మండలం ఎర్రంపేట లో వి వి సి మోటార్ వారి మహీంద్రా ట్రాక్టర్ షోరూం ని నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీడీపీ చింతూరు మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్. జమాల్ ఖాన్ మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎండీ. జహంగీర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న మహీంద్రా కస్టమర్లకు మంచి నాణ్యమైన నమ్మకం తో కూడిన సర్వీస్ అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మహీంద్రా సేల్స్ మేనేజర్ రవికిరణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సల్మాన్ రాజు,చింతూరు టీడీపీ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ నర్సింహారావు, మాజీ అధ్యక్షులు చిన్నరెడ్డి, నాయకులు వాఖ. జానీ, పొదిలి. రామారావు,తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు
## వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం
### పరిశీలించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి





**కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం- చిర్ల జగ్గిరెడ్డి**

కొత్తపేట ,(కింగ్ )
నేడు కొత్తపేట నియోజకవర్గంలో నిర్వహించనున్న "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం ఏర్పాట్లను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి చేపట్టిన ఏర్పాట్లపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పలు ఆలయాల నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు...



కొత్తపేట ,(కింగ్ )
కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గంలోని తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణం (శ్రీవాణి) ట్రస్ట్ ద్వారా రూ.50లక్షల నిధులు మంజూరు అయ్యాయి.కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో శ్రీ రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు, ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం బండారు కాలనీలో శ్రీ వినాయక దుర్గాదేవి సమేత లక్ష్మిదేవి ఆలయం నిర్మాణానికి రూ. 20 లక్షలు,ఆత్రేయపురం రజక కాలనీలో శ్రీ సత్తెమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే ఆయా ఆలయాల నిర్మాణ పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులు కృషి చేసిన ఎమ్మెల్యే బండారును పలువురు అభినందించారు.

## ఒక్కరోజే. రూ. రెండు కోట్లు మత్స్య సంపద లభ్యం..
## అమీనాబాద్ రేవులో మత్స్యకారుల కోలా హాలం





యు కొత్తపల్లి ,(కింగ్ )
మండలం ఉప్పాడ మత్స్యకారులకు పంట పండింది. నాలుగు రోజులు వేట నిషేధం అమల్లో ఉన్న మత్స్యకారులు ఇబ్బందుల వల్ల ముందుగా సముద్రంపై వేటకు వెళ్లారు. మూడు రోజుల క్రితమే వేటకు వెళ్లిన తొలిరోజు మత్స్య సంపద లభించకపోవడంతో తిరిగి వచ్చేసారు. గురువారం తెల్లవారుజామున మరల బోట్లని వేటకు వెళ్లాయి.. సముద్రంపై మత్స్యకారులు వేటాడారు. వలలకు కవ్వళ్ళు అనే చేపలు లభించాయి. అయితే ఈ చేపలు అన్ని చేపలు పడే సమయంలో పెద్ద గిరాకీ ఉండదు.. కానీ ఏ చేపలు పడకపోవడంతో కవ్వళ్ళ చేపలు. భారీ నుంచి అతి భారీ స్థాయిలో లభించడంతో వీటికి మరింత గిరాకీ పెరిగింది. ఒక నెట్టు సుమారు 4. వేలుకు కొనుగోలు చేస్తున్నారు.. సాధారణ సమయంలో అయితే 2000 కూడా ఉండదు. ఈ చేప వేపుకుని తిన్న... పులుసు పెట్టుకున్న మంచి రుచి ఉంటాదని మత్యకార్లు చెబుతున్నారు.. వేలంపాట లో పాడిన కవ్వాళ్ళ చేపలను వేలం పాట దారులు ఇతర రాష్ట్రాల వాహనాలపై ఎక్కించే పనులు నిమగ్నమయ్యారు. కేరళ. మహారాష్ట్ర.. ఒరిస్సా.. మహారాష్ట్ర.. వెస్ట్ బెంగాల్.. ఇలా ఇతర రాష్ట్రాలకు తరలించారు.. మత్స్యకారులకు తొలి సంపద పడటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజల సమస్యలపై స్పందిస్తున్న ఎంపీపీ బడుగు రమేష్ బాబు.

కొయ్యూరు ,(కింగ్ )




కొయ్యూరు మండల ఎంపీపీ బడుగు రమేష్ బాబు ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ స్పందిస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న చింతలపూడి ఎంపీటీసీ పొడుగు రత్నంను పరామర్శించిన ఆయన, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన చికిత్స కోసం అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఎం. మాకవరం గ్రామంలో నివాస గృహాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న ఎంపీపీ స్వయంగా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గ్రామాల్లో తలెత్తే చిన్నచిన్న సమస్యలను వివాదాస్పదంగా మార్చకుండా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ప్రజల నుంచి వచ్చే వినతులను విని స్పందించడం, సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గ్రామాలను సందర్శించడం ద్వారా ఎంపీపీ బడుగు రమేష్ బాబు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.

# అంతా మా ఇష్టం అంటున్న టిటిఈ లు

విశాఖపట్నం,(కింగ్ )

కొత్త జోన్, కొత్త డివిజన్ లో టిటిఈ ల ఇష్టరాజ్యం ఉత్తరాంధ్ర వాసుల కలలు సాకారం అయిన విశాఖపట్నం రైల్వే జోన్ లో విశాఖపట్నం డివిజన్ లో గల కొంతమంది టిటిఈ ల సొంత ప్రయోజనాల కోసం వ్యవహార శైలి వలన మొత్తం టిటిఈ లు అందరికి చెడ్డపేరు వస్తుంది.ముఖ్యం గా ప్రధానమంత్రి అత్యంత ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన వందేభారత్ ట్రైన్స్ లో గట్టిగా చేతివాటం తో టికెట్ లేని ప్రయాణికులను కూడా రాజమండ్రి, విజయవాడ తదితర ప్రాంతాలకు అనుమతిస్తూ ఎలాంటి సంకొచం లేకుండా ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్లైన్ ప్రెమెంట్స్ కూడా నిర్భయంగా తీసేసుకుంటున్నారు.

ఈ మధ్యన ఒక అద్వకేట్ దగ్గర కూడా ఈ విదంగా అమౌంట్ కలెక్ట్ చేసి అతనికి ఏ విధమైన రిసీప్ట్ ఇవ్వకపోవడం వలన అతను హయ్యర్ అథారిటీ కి కంప్లైంట్ చెయ్యడం తో పెద్ద వారి సహకారం తో అధికారులను మిస్ గైడ్ చేసి ఎలాంటి పనిషమెంట్ లేకుండా తప్పించుకున్నారు.

అదేవిదంగా ఒక టిటిఈ పెద్దలను ప్రసన్నం చేసుకుని అధికారులపై వత్తిడి తెచ్చి ట్రాన్ఫర్ లను తప్పించుకుంటూ తనకు అర్హత లేకపోయినా ఇంచార్జి పోస్ట్ కోసం గట్టిగా పైరవీలు చేస్తూ ఆ పోస్ట్ కి సీనియారిటీ ప్రకారం



రావలిసిన వాళ్ళను బెదిరిస్తూ తనకు తెలిసిన మీడియా ద్వారా వాళ్లపై లేనిపోని నిరధారమైన ఆరోపణలు చేయిస్తూ తీవ్రమైన ప్రయత్నాలు చెయ్యడం అనేక విమర్శలకు దారి తీస్తోంది.ఇంకొంతమంది వాళ్లకు నచ్చిన డ్యూటీ, నచ్చిన ట్రైన్స్ ఇవ్వకపోతే ఆ ఇంచార్జి లను బ్లాక్ మెయిల్ చేసే విదంగా ఏదో ఫాల్స్ అలిగేషన్ క్రియేట్ చేస్తూ వాళ్ళ పబ్బం గడుపుకుంటున్నారు

వీళ్ల పోరు పడలేక ఆ సీట్ లో ఉన్న ఇంచార్జ్ గత్యంతరం లేక వీళ్ళు చెప్పింది చేస్తూ ఒక క్రమపద్ధతి లేని రోస్టర్ లో వీళ్ళు కావలిసిన ట్రైన్స్ వీళ్ళు అనుకున్న డ్యూటీ లు ఇవ్వడం జరుగుతుంది.విజిలెన్స్,

ఉన్నతాధికారులు ఇకనైనా ఈ విషయాల పై దృష్టిలో పెట్టి ఈ ఇష్టరాజ్య వ్యవహారాలను గాడిన పెట్టి నూతన డివిజన్ ను వున్నతంగా తీర్చిదిద్దుతారని కోరుకుంటున్నాం.

# హోమియోపతి వైద్యాన్ని అవమానిస్తే వారిపై జాతీయ హోమియో కమిషన్ చర్యలు తప్పవు:ఐ.ఐ.హెచ్.పి

విశాఖపట్నం,(కింగ్ )

నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి (చీజ౦) పరిధిలోని బోర్డ్ ఆఫ్ ఎథిక్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఇన్ హోమియోపతి ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్‌ను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ ( ఐ.ఐ. హెచ్.పి) విశాఖ జిల్లా శాఖ నందలి వైద్యులు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తోంది అని విశాఖ అధ్యక్షులు హొడా.పి.రాఘువేంద్ర రావు తెలిపారు.హోమియోపతి భారతదేశంలో చట్టబద్ధంగా గుర్తింపు పొందిన వైద్య విధానమని, అర్హత కలిగిన మరియు నమోదిత హోమియో వైద్యులను "క్వాక్"లుగా లేదా హోమియోపతిని "క్వాకరీ"గా అభివర్ణించడం పరువు నష్టం కలిగించే చర్యగా పరిగణించ బడుతుందని ఎన్ సి హెచ్ స్పష్టం చేయడం అభినందనీయమని సంస్థ జాతీయ సభ్యులు డా.జి.రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. కేరళ రాష్ట్రంలోని లివర్ డాక్టర్ అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలు గా సైబర్ బుల్లీయింగ్ ద్వారా హోమియోపతి వైద్యాన్ని కించపరిచేలా మెసేజ్లు మరియు హోమియో వైద్యులను సోషల్ మీడియా ద్వారా ఉద్దేశపూర్వకంగా వేధించటం, అవమానించటం వల్ల ఐ.ఐ.హెచ్.పి నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతిని ఆశ్రయించగా ఘాటుగా స్పందించిందని అన్నారు.శాస్త్రీయ చర్చలు, పరిశోధనలు మరియు నిర్మాణాత్మక విమర్శలను హోమియోపతి వైద్య సమాజం ఎల్లప్పుడూ స్వాగతిస్తుందని, అయితే వ్యక్తిగత దూషణలు, వృత్తిపరమైన అవమానాలు మరియు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ బులీయింగ్‌ను ఏ విధంగానూ సమర్థించబోమని సంస్థ కార్యనిర్వాహక సెక్రటరీ డాక్టర్ సునీత వాకా హొతెలిపారు. ఎన్ సి హెచ్ తీసుకున్న ఈ చర్యలకు ఐఐహెచ్ పి విశాఖ జిల్లా యూనిట్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది అని ఐ.ఐ.హెచ్.పి సంస్థ పునరుద్ఘటించింది.

## "మనభూమి-మనకు" కార్యక్రమం

# భూమి పట్టాలు పంపిణి

కొయ్యూరు ,(కింగ్ )







అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం అంతట పంచాయితీ టెంకలా పనుకులు గ్రామంలో ప్రభుత్వ భూమి రీ-సర్వే కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "మనభూమి-మనకు" కార్యక్రమం ప్రభుత్వం స్వయంగా రీ-సర్వే చేసి రాజముద్రతో కూడిన భూమి పట్టాల పంపిణీ

కొయ్యూరు మండల డిప్యూటీ తహసీల్దార్ వి కుమార్ స్వామి, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ అప్పన్న వీ ఆర్ ఓ పద్మ, మాజీ సర్పంచ్ సుర్ల చంద్రరావు - కూటమి నాయకులు, కోపరేటివ్ డైరెక్టరు శ్రీ రీమల చంద్రరావు, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా నాయకులు అరిమెల రాజు,గ్రామ పెద్దలు, పాతుని నాగరాజు, పా తుని రాజబాబు, విష్ణు, మచ్చల రాజు, ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులకు పేరుపేరునా రాజముద్రతో కూడిన భూమి పట్టాలను అందజేశారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ భూమికి హక్కు పత్రం రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అధికారం పోయినా తీరు మారదా జగన్,టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు

విశాఖపట్నం,(కింగ్ )



అనుకోకుండా ప్రమాదవశాత్తు జరిగిన స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై భాదితులను పరామర్శించడం మానేసి శవ రాజకీయాలు చేస్తారా? అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, అనకావల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. భీ విం లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ లో జరిగిన దుర్ఘటనపై యావత్ దేశమంతా తల్లడిల్లిందని అన్నారు. రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వం కూడా క్షణాల్లో స్పందించి బాధితులకు అత్యవసర చికత్సకు ఆదేశాలు ఇవ్వడం, మరణించిన కుటుంబాలకు ఆర్ధిక భరోసా ఇవ్వడం జరిగిందని అన్నారు. జరిగిన సంఘటనపై సానుకూలంగా స్పందించి భాదితులను పరామర్శించడం మానేసి రాజకీయ విమర్శలు చేస్తూ, శవ రాజకీయాలు చేయడానికి మీకు మనసెలా వచ్చిందని అన్నారు. అధికారం పోయినా ఇంకా మీకు బుద్ధి రాకపోతే ఎలా అని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉండగా ఎల్జి పాలిమర్స్ ఘటన జరిగితే కనీసం ఆసుపత్రికి వెళ్లి బాధితుల ముఖం చూడకుండా విమానశ్రయంలో కంపెనీ పెద్దలతో మాట్లాడి వెళ్ళిపోయిన మీరు ఇప్పుడు మాట్లాడటం దెయ్యాలు వేదాలు అల్లినట్లు ఉందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖమంత్రి నారా లోకేష్, హోమ్ మినిస్టర్, జిల్లా కలెక్టర్ తదితర అధికారులంతా ఉన్నపలంగా స్పందించి బాధితులకు అండగా ఉన్నారని అన్నారు. ఇకనైనా మారండి జగన్ రెడ్డి ప్రతీ క్షణం రాజకీయాలు చేయడం మంచిదికాదని గంటా నూకరాజు హితవు పలికారు.

# జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా టి. అబ్బులు ఎంపిక



## జిల్లా వ్యాప్తంగా అన్ని క్రీడా సంఘాల సమన్వయంతో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా- టి. అబ్బులు

అమలాపురం,(కింగ్ )





డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో 10-06-2026న నిర్వహించిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో ఆలమూరు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ మార్షల్ ఆర్ట్స్ సీనియర్ గ్రాండ్ మాస్టర్ టి. అబ్బులు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మార్షల్ ఆర్ట్స్ రంగంలో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందిస్తూ అనేక మంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలకు తీర్చిదిద్దిన టి. అబ్బులు సేవలను గుర్తించి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఈ బాధ్యతలను అప్పగించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా టి. అబ్బులు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని క్రీడా సంఘాల సమన్వయంతో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానని పేర్కొన్నారు. టి. అబ్బులు ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడ శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి పప్పుల రామచంద్రమూర్తి, ముఖ్య సలహాదారులు డాక్టర్ నాగేంద్ర, సంఘ ముఖ్య నాయకులు వెంకటరమణ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ చిట్టూరి చంద్రశేఖర్, సీనియర్ కరాటే మాస్టర్స్ బి.కె. రత్నం, పి. అంజి, పి. త్రిమూర్తులు, మురళీకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# నంద్యాల సబ్ డివిజన్ లోని పలు పోలీస్ స్టేషన్ ల ఆకస్మిక తనిఖీ.

**ప్రజల రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలి.**

**శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయండి.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

నంద్యాల ,(కింగ్ )





నంద్యాల జిల్లా సునీల్ షోరాణ్ గురువారం నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నంద్యాల టూ టౌన్ (2ుశీషఅ), త్రీ టౌన్ (3 ుశీషఅ), తాలూకా పోలీస్ స్టేషన్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ మరియు గోస్పాడు పోలీస్ స్టేషన్లను ఆయన సందర్శించి పలు రికార్డులను పరిశీలించడంతో పాటు జరుగుతున్న విధులను క్షుణ్ణంగా పరిశీలించారు. ుఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలోని స్టేషన్ డైరీ, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ుసబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, రాత్రి వేళల్లో గస్తీ (పెట్రోలింగ్) నిర్వహణ, అసాంఘిక మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచాలని, నేరాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ుకంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించి, అత్యవసర సమయాల్లో స్పందించే వేగాన్ని (=వంజూశీఅంవ ుఱఎవ) మరింత మెరుగుపరచాలని ఆదేశించారు.సి సి కెమెరాల పనితీరు, 112 కాల్స్ పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని ఆదేశించారు. ుపోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నీ+=ా ఫిర్యాదులపై నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ గారితో పాటు స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ప్రజలకు చేరువైన ప్రభుత్వ విజయాలను విస్తృతంగా చాటాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల ,(కింగ్ )



రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం'' కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులతో కార్యక్రమ ఏర్పాట్లపైహొవీడియో కాన్ఫరెన్స్హొద్వారాహొసమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సాధించిన ప్రగతిని ప్రజలకు విస్తృతంగా తెలియజేయడమే లక్ష్యంగా జూన్ 12 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాస్థాయిలో జూన్ 17న నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డులో భారీ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సుమారు 5,000 మంది లబ్ధిదారులు, మార్గదర్శులు, వివిధ వర్గాల ప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, యువత, విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను కార్యక్రమంలో ప్రదర్శించడంతోపాటుహొ ప్రజల ముందుకు తీసుకురావాలని సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగశక్తి, ఉద్యోగ మేళాల ద్వారా ఉపాధి పొందిన యువత, గృహ నిర్మాణ లబ్ధిదారులు, తదితర పథకాల లబ్ధిదారులలో ఉత్తమ వక్తలను ఎంపిక చేసి కార్యక్రమంలో మాట్లాడేలా సిద్ధం చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమగ్రంగా ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, పరిశ్రమలు, పల్లె పండుగ, స్వచ్ఛత, పర్యాటకం, మౌలిక సదుపాయాలు, హరితాభివృద్ధి తదితర రంగాలలో జిల్లాలో సాధించిన పురోగతిని గణాంకాలతో సహా ఆకర్షణీయంగా ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. టేక్కె ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఎల్ఈడి స్క్రీన్లు, వైద్య శిబిరాలు, రవాణా సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసే వేదికగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధుమణి ఆసుపత్రి ఉచిత శస్త్ర చికిత్సల సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్

**37 వ ఉచిత శస్త్ర చికిత్సల శిబిర కరపత్రాలు విడుదల చేసిన మంత్రి ఫరూక్**

**జులై 20 నుండి 26 వ తేదీ వరకు వారం రోజులపాటు 50 లక్షల రూపాయల విలువ చేసే 100 శస్త్ర చికిత్సలు నిర్వహిస్తాం: డాక్టర్ మధుసూదనరావు**

**వారం రోజులు ఉచిత ఓపిడి సేవలు మరియు మందుల పంపిణీ: డాక్టర్ మణిదీప్**

నంద్యాల ,(కింగ్ )




మధుమణి ఆసుపత్రి ఆధ్వర్యంలో గత 36 సంవత్సరాలుగా ప్రతిఏటా నిర్వహిస్తున్న ఉచిత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సల ఉచిత వైద్య శిబిరం ఈ ఏడాది నిర్వహించే శిబిరం కరపత్రాలను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జూలై 20 నుండి 26వ తేదీ వరకు వారం రోజులపాటు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహిస్తున్నారు. కరపత్రాల విడుదల సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నిరుపేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ మధుసూదనరావు సేవలు ఆదర్శనీయమని ప్రశంసించారు. నంద్యాల వైద్యులు అనేకమంది విస్తృత సేవలు అందించడం హర్షనీయమన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ మణిదీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారం రోజులలో 50 లక్షలు విలువచేసే 100 శస్త్ర చికిత్సలు నిరుపేదలకు ఉచితంగా చేస్తామని, వారం రోజులు ఉచిత ఓపిడి సేవలు మందులు కూడా ఉచితంగా అందజేస్తామని అన్నారు. తమతో పాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ ఈఎన్టి వైద్యులు చెన్నైకి చెందిన డాక్టర్ కైలాస్ స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, బెంగళూరుకు చెందిన దీపక్ హల్దిపూర్, డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ మంజునాథ్,డాక్టర్ హర్షద్, విజయవాడకు చెందిన డాక్టర్ విద్యాసాగర్, కరీంనగర్ డాక్టర్ శ్రీపతి నాయుడు, హైదరాబాద్ కు చెందిన డాక్టర్ తేజస్వి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రోహిత్ శస్త్ర చికిత్సలు చేస్తారని, ఈ ఆపరేషన్లకు అవసరమైన అనస్తీసియా ప్రముఖ మత్తు మందు వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మాధవి డాక్టర్ వంశీ సేవలందిస్తారని తెలిపారు. కేవలం నిరుపేదలు అయిన వారికి మాత్రమే చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ తో పాటు డాక్టర్ మధుసూదనరావు, . కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, డాక్టర్ మణిదీప్ ,తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

# యోగా కార్యక్రమాల విజయవంత నిర్వహణకు అధికారులు, యోగా అసోసియేషన్లు సమన్వయంతో పనిచేయాలి

**యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం - ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి**

**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ,(కింగ్ )




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహించనున్న యోగా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, యోగా అసోసియేషన్లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యోగ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై యోగా ప్రచార కార్యక్రమాలు, ప్రజల్లో యోగాపై అవగాహన పెంపు చర్యలు, నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 7 నుండి 21 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక యోగా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యోగా కార్యక్రమాల్లో పాల్గొని విశేష స్పందన చూపారని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక థీమ్లను కేటాయించగా, నంద్యాల జిల్లాకు యోగా అసోసియేషన్ల భాగస్వామ్యంతో ఈనెల 17వ తేదీ కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించియున్నారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం, మహానంది వంటి ఆధ్యాత్మిక క్షేత్రాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యోగా ప్రాముఖ్యతను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు మహానంది దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు సుమారు 1,500 మంది పాల్గొనే యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

అలాగే జూన్ 17న నంద్యాల పట్టణంలో సుమారు 5,000 మంది పాల్గొనే భారీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. యోగా కార్యక్రమాల నిర్వహణకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ వెలుపల ఉన్న ప్రాంగణాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పాల్గొనే వారికి అనుకూలంగా డయాస్ ఏర్పాటు, గ్రీన్ కార్పెట్, తాగునీటి సదుపాయం, పారిశుధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. చిన్న రాళ్లు, వ్యర్థాలను తొలగించి గ్రీన్ మ్యాట్లతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డిఎస్డిఓను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ, శానిటేషన్ లేదా ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు హౌస్కీపింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు 'పురమిత్ర' మొబైల్ యాప్లను వినియోగించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, పన్నులు, పౌర సేవలు తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఈ యాప్ల ద్వారా నమోదు చేస్తే 24 గంటల్లోపు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా 'పురమిత్ర' యాప్ను డౌన్లోడ్ చేసుకుని సులభంగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా, పాఠశాలలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రజా ప్రదేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్లాస్టిక్ రహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఆయుష్ కోఆర్డినేటర్ డా. యశోధర, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సర్వ సభ్య సమావేశం.

కర్నూలు ,(కింగ్ )

14/5/2026 తేది ఆదివారం నంద్యాల లోవివేకానంద ఆడిటోరియం Opp ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ శ్రీనివాస నగర్ నంద్యాల. నందు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా సర్వ సభ్య సమావేశం ఉదయం 10 గంటలకు జరుగును. కావున జిల్లాలోని 7 నియోజకవర్గం బ్రాహ్మణ సోదర సోదరిమనులందరు హాజరై బ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి పైన మే సలహా సూచనలు తో పాటు జిల్లా కార్యవర్గ విస్తరణ పైన చర్చ జరుగును. కావున బ్రాహ్మణులూ ఈ కార్యక్రమం కు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాను.
మీ యన్. వెంకటరామరాజు జిల్లా అధ్యక్షులు APBSS వ్యవస్థపాక సభ్యులు. వై. విశ్వనాథ్
రాష్ట్ర రాజకీయ వ్యవహారల కన్వీనర్. కే. నవీన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ాూాదీూా

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."